క్లుప్తంగా

పాఠశాలల సందర్శన



పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న మానిటరింగ్ బృందం

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, వెంకట్రావుపల్లి, నర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలతో పాటు, కేజీబీవీ పాఠశాలలను మానిటరింగ్ బృందం సోమవారం సందర్శించింది. ఆయా పాఠశాలల్లో అంతర్గత మూల్యాంకనానికి సంబంధించిన రికార్డులు, పరీక్షా పత్రాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ 20 మార్కులు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. విలాసాగర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బొలగం శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్, తెలుగు ఉపాధ్యాయుడు ఎం.రాజిరెడ్డి, పి. మోహనకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

గంభీరావుపేట: మండలంలో మంగళవారం నుంచి జరగనున్న ప్రజాహిత యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ పిలుపునిచ్చారు. కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కు కార్యకర్తలు, నాయకులు పెద్దసంఖ్యలో హాజరై స్వాగతం పలకాలని కోరారు. నాయకులు గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పత్తి స్వామి, లక్ష్మీపురం రాజుగౌడ్, లక్కిరెడ్డి రాజిరెడ్డి, మాండ్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర ఫొటోలు పంపిణీ



ఫొటోలు అందిస్తున్న బీజేపీ నాయకులు

ఎల్లారెడ్డిపేట: అయోధ్య రామమందిరం ఫొటోలను బీజేపీ నాయకులు ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో సోమవారం ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. స్థానిక 78వ బూత్‌లో గాజుల దేవదాస్ ఆధ్వర్యంలో రామమందిరం ఫొటోలను పంపిణీచేశారు. నాయకులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

తంగళ్లపల్లి: జిల్లెల్లలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ మాట్ల మధు అల్పాహారం అందించేందుకు ముందుకొచ్చారు. సోమవారం విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఎంపీటీసీ చెన్నమనేని వెంకట్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సతీశ్‌రెడ్డి, గణేశ్, అబ్బాడి తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి, హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు గులాబీ దండు



బీఆర్‌ఎస్ శ్రేణులతో జిందం చక్రపాణి

సిరిసిల్లటౌన్: నల్గొండలో మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం నిర్వహించే భారీ బహిరంగ సభకు సిరిసిల్ల గులాబీదండు సిద్ధమైందని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పేర్కొన్నారు. సభకు వెళ్లడంపై సోమవారం సిరిసిల్ల ప్రగతిభవనంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్, టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ ప్రవీణ్, మ్యాన రవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం చీర్లవంచ ఎంపీటీసీ వనపర్తి దేవరాజు బీఆర్‌ఎస్ పార్టీకి సోమవారం రాజీనామా చేసినట్లు ఓప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయనకు కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, అనుపురం ఎంపీటీసీ బస రాజశేఖర్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని రైతు చర్చ మండలిలో ప్రతిమ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. 300 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కళాశాల మార్కెటింగ్ చైర్మన్ కౌశిక్, ప్రేమ్‌సాగర్‌రావు, సీఈవో ప్రసాద్‌రావు, ఏరియా కోఆర్డినేటర్ బాల్‌శంకర్, రైతు చర్చ మండలి చైర్మన్ రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గన్న మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటోవాలా.. బతుకు దివాలా

- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో తగ్గిన ఆదాయం
- గంటల తరబడి లైన్‌లో ఉన్నా.. ఆటోలు ఎక్కని ప్రయాణికులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటోడ్రైవర్లు



ప్రయాణికుల కోసం నిలిపిన ఆటోలు

గంభీరావుపేట: ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పథకం అమలుకావడంతో ఆటోలో మహిళలు ప్రయాణించడమే తగ్గిపోయింది. ఫలితంగా ఆటోడ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సుసౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే మహిళలు ఆటోల్లో కొంత దూరం ప్రయాణించి తర్వాత బస్సుల్లో వెళ్తున్నారు.

ఏడాదికి రూ.12వేలపై పెదవి విరుపు

ఆటోవాలాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.12వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ దీనిపై ఆటోడ్రైవర్లు పెదవి విరుస్తున్నారు. రోజుకూ రూ. 500 వరకు సంపాదించుకునే తమకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసాయం సరిపోదని వాపోతున్నారు.

మండలంలో 300 ఆటోలు

మండలవ్యాప్తంగా సుమారు 300 ఆటోలు ఉన్నాయి. ఆటోజీవనమే ప్రధానాధారంగా కుటుంబాలను పోషించుకుంటున్నారు. వచ్చే ఆదాయంతో ఆటో ఫైనాన్స్‌లు చెల్లిస్తున్నారు. ఇప్పుడు ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటోడ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించాలని కోరుతున్నారు.

ఆదాయం తగ్గింది



ఒక్కో ఆటోకు రోజుకూ ఒక ట్రిప్పు దొరకడమే కష్టంగా మారింది. ఏళ్ల తరబడి ఆటో నడపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో పొద్దంతా లైన్లో ఉన్నా ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది.

– ఇబాదుల్లాఖాన్, ఆటో యూనియన్ సంఘం అధ్యక్షుడు, గంభీరావుపేట

కుటుంబ పోషణ కష్టం



పొద్దుగాల్ల ఆటో తెచ్చి పాయింట్‌మీద పెడితే రాత్రి వరకు ప్రయాణికుల కోసం గంటలకొద్దీ ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఆటో ఫైనాన్స్‌లు చెల్లించలేకపోతున్నాం. కు టుంబ పోషణకు కష్టమైతుంది. ప్రభుత్వం ప్రకటించిన ఆర్థికసాయం పెంచాలని కోరుతున్నాం.

– ఖలీల్, ఆటో డ్రైవర్, గంభీరావుపేట

ఖర్చులకు సరిపోవడం లేదు



మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆటోల గిరాకీ తగ్గింది. ప్ర యాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే వెళ్తున్నారు. మాకు ట్రిప్పు కూడా దొరకడం లేదు. ఇంటి ఖర్చులు కూడా రాక ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పరిస్థితిపై దృష్టిసారించాలని కోరుతున్నాం.

– ప్రభు, ఆటోడ్రైవర్, గంభీరావుపేట

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు



బోయినపల్లి: బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోను సన్మానిస్తున్న నాయకులు



గంభీరావుపేట: సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

చందుర్తి : అంకితభావంతో పనిచేసే ప్రతి అధికారికి ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ బైరగోని లావణ్య అన్నారు. ఎంపీడీవో పత్తి రవీందర్ జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్తుండగా మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, ఎంపీవో ప్రదీప్‌కుమార్, సిబ్బంది, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: బదిలీపై జగిత్యాల జిల్లాకు వెళ్తున్న బోయినపల్లి ఎంపీడీవో నల్లా రాజేందర్‌రెడ్డిని ఎంపీడీవో కార్యాలయంలో పలువురు మాజీ సర్పంచులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో ఏ.గంగాతిలక్, మాజీ సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ఎంపీడీవో రమాదేవిని మండల పరిషత్ ఉద్యోగులు, ఉపాధిహామీ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఎంపీవో ఆరిఫ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏపీవో ఆనంద్, సీనియర్ అసిస్టెంట్ సురేశ్, హరిప్రియ, మధు, టీఏ రమేశ్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోను మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజశేఖర్, కార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమావేశమైన పూర్వ విద్యార్థులు

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని వరదవెల్లి హైస్కూల్‌లో 2008–09లో పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం పాఠశాలలో జరిగింది. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు.

‘కొండూరి’కి సన్మానం



పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ

సిరిసిల్లటౌన్: నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్, బ్యాంకర్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన కొండూరి రవీందర్‌రావును జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అభినందించారు. సోమవారం ఆయనను రాఘవరెడ్డితో పాటుగా జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు తిప్పిరెడ్డి కిషన్‌రెడ్డి, బండ నర్సయ్య యాదవ్, జి. కృష్ణరెడ్డి, కిషన్‌యాదవ్, బండి దేవదాసు తదితరులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కరెంట్‌షాక్‌తో చేపలు పట్టిన ఇద్దరి రిమాండ్

ఎల్లారెడ్డిపేట: మానేరువాగులో కరెంట్‌షాక్‌తో చేపలు పడుతున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. నారాయణపూర్‌కు చెందిన ఎలవేని శ్రీనివాస్ ఫిర్యాదుతో పదిరకు చెందిన దొంతరవేణి విజయ్, కుర్ర భాస్కర్‌లపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరికి కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు వివరించారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ ఎవరైనా కరెంట్‌షాక్‌తో జంతువులను, చేపలను పడితే పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

అక్రమంగా మట్టి తరలింపు



కోనరావుపేట: చెరువులో అక్రమంగా తవ్వకాలు చేపట్టి మట్టి తరలించారు. కట్టను ధ్వంసం చేసినా అధికారులు స్పందించడం లేదు. మండలంలోని మామిడిపల్లి గ్రామశివారు చిన్నన్న పెద్దన్న కుంటలో కొన్నిరోజుల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. నీటిపారుదల శాఖకు చెందిన ఈ కుంట నుంచి కాంట్రాక్టర్ మట్టిని అక్రమంగా తరలించి పనులను వినియోగించుకుంటున్నారు. ఇందుకు రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకున్నా మట్టి తరలించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెరువులోంచి తరలించిన మట్టిని హన్మాజీపేట శివారులోని వంతెన నిర్మాణానికి వినియోగిస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. మట్టిని తరలించిన కాంట్రాక్టర్ వాహనాల రాకపోకల కోసం చెరువుకట్ట తవ్వారు. కట్టిన రివిట్‌మెంట్ కూలగొట్టి రహదారి ఏర్పాటు చేశారు. ఈ విషయమై ఈఈ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

మూడిళ్లలో చోరీ

కోనరావుపేట: మండలంలోని గ్రామాల్లో వరుస దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా శివంగాలపల్లిలో ఆదివారం అర్ధరాత్రి సుమారు ఒంటి గంట ప్రాంతంలో మూడిళ్లలో చోరీ జరిగింది. గ్రామానికి చెందిన గూడూరి లక్ష్మీనారాయణ ఇంట్లో చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు రూ. 5 వేలు నగదు, జంగం లక్ష్మి ఇంట్లో 20 తులాల వెండి గొలుసులు, రూ. 3 వేలు, బొడ్డు దేవయ్య ఇంట్లో 30 వెండి గొలుసులు ఎత్తుకెళ్లారు. ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సంఘటనా స్థలాలను సందర్శించారు. డాగ్‌స్క్వాడ్, ఫింగర్‌ప్రింట్ సిబ్బందిని పిలిపించి ఆధారాలు సేకరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువకులు రాత్రి వేళల్లో గస్తీ తిరగాలన్నారు.

సంక్షిప్త వార్తలు

• చెక్‌డ్యాం పరిశీలన

వేములవాడరూరల్: మండలంలోని జయవరం గ్రామంలో మూలవాగుపై నిర్మించిన చెక్‌డ్యాంలను ఇరిగేషన్ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. గత వర్షాకాలంలో నీటి ప్రవాహానికి చెక్‌డ్యాం కొట్టుకుపోయి పక్కన ఉన్న పొలాలు మొత్తం మూలవాగులో కలిసిపోయాయి. దీంతో నష్టం, రైతుల వివరాలను నమోదు చేసుకున్నారు. నష్టపరిహారం అంచనాల వివరాలను అధికారులకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాస్, సర్వేయర్ రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచ్ రాజు, రైతులు పాల్గొన్నారు.

• రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వీర్నపల్లి: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో చదివే విద్యార్థి రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు ఎంపికైనట్లు స్పెషల్ ఆఫీసర్ నీలిమా తెలిపారు. రైతులు వ్యవసాయ పనులకు వెళ్లేటప్పుడు విష పురుగులు, పాములు కుట్టకుండా ఉండేందుకు అవసరమైన పరికరాన్ని విద్యార్థి తయారుచేసినట్లు తెలిపారు.

• ఇద్దరు దొంగల అరెస్ట్

సిరిసిల్లక్రైం: సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన గండ మల్లేశం ఇంట్లో దొంగలు చొరబడి సెల్‌ఫోన్, నగదు ఎత్తుకెళ్లినట్లు ఈ నెల 11న పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేయగా, సోమవారం ఆకుబత్తిని శ్రీకాంత్, గంగుల శ్రీధర్ పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి మొబైల్, రూ.5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రఘుపతి తెలిపారు.

• పద్మశాలీ సంఘానికి కుర్చీలు అందజేత

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పద్మశాలీ సేవా సంఘానికి సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శనివారం కుర్చీలు అందజేశారు. సంఘం చైర్మన్ రాపెల్లి దేవాంతం కృష్ణారెడ్డిని సన్మానించారు. ఎంపీపీ రేణుక, ఎంపీటీసీ నాగరాణి, అనసూయ, సంఘం బాధ్యులు రమేశ్, శ్రీనివాస్, భాస్కర్, భాస్కర్, బాలరాజు పాల్గొన్నారు.

• మైసమ్మ తల్లికి పూజలు

వీర్నపల్లి: ఎర్రగడ్డ తండాలో మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. పూజారి ప్రేమ్ సింగ్, మహారాజ్ జ్యోతి బాయ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భూమిపూజ చేశారు.

• దొరికిన ఫోన్ అప్పగింత

తంగళ్లపల్లి(సిరిసిల్ల): వీణవంక మండలంమామిడాలపల్లికి చెందిన దరిపల్లి అరవింద్ తన సెల్‌ఫోన్ ఆదివారం రాత్రి ఎల్‌ఎండీ మెయిన్‌రోడ్డుపై పోగొట్టుకున్నాడు. ఇల్లంతకుంట మండలకేంద్రానికి చెందిన అజీమ్‌కు ఫోన్ దొరకగా కాంటాక్ట్ లిస్టు ద్వారా అరవింద్‌కు సమాచారం అందించాడు. సెల్‌ఫోన్‌ను పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ బండారి శ్రీనివాస్ సమక్షంలో అరవింద్‌కు అజీమ్ ఫోన్ అందజేశాడు. దీంతో అజీమ్‌ను అభినందించారు.

• నిఖిల్‌కు అభినందన

తంగళ్లపల్లి (సిరిసిల): ఇల్లంతకుంట మండలం దాచారంకు చెందిన కరివేద నిఖిల్ రెడ్డి టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాల్లో జిల్లాస్థాయిలో 4వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో 142వ ర్యాంకు సాధించి ప్రతిభచూపాడు. 300 మార్కులకుగాను 191 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకు సాధించిన నిఖిల్ రెడ్డిని మాజీసర్పంచ్ గొడిశెల జితేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు.

• సభకు తరలిరావాలి

ముస్తాబాద్: కృష్ణాజలాల సాధించుకునేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుమేరకు చేపట్టిన చలో నల్లగొండ సభకు పెద్దఎత్తున తరలిరావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్ రావు అన్నారు. ముస్తాబాద్, కొండాపూర్, గూడెం గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులతో మాట్లాడారు.

• కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): కృష్ణజలాల దోపిడీ గత ప్రభు త్వ నిర్లక్ష్యమేనని, దీనికి మాజీ సీఎం కేసీఆర్ కారణమని ఆరోపిస్తూ రాచర్ల గొల్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాహెబ్, వంగ గిరిధర్‌రెడ్డి, నారాయణరెడ్డి, గోగురి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాలుగా పోరాటం

- ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్



మాట్లాడుతున్న లక్ష్మణ్

ఎల్లారెడ్డిపేట: మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ అలుపెరగని పోరాటం చేస్తుందని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించే సమావేశానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని ప్రతీ గ్రామం నుంచి మాదిగ ఉపకులాల విద్యార్థులు, యువత, మహిళలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏ, బీ, సీ, డీ వర్గీకరణ కోసం సాగుతున్న పోరాటంలో అందరం భాగస్వాములు కావాలని కోరారు. పార్టీలకతీతంగా మంద కృష్ణ మాదిగ పోరాటాన్ని బలపరుస్తామని కోరారు. సమావేశంలో వడ్లూరి రాజం, గోపాల్, నేరెళ్ల శ్రీనివాస్, భగవంతు, పుత్తూరు రాజం, సత్తయ్య, దేవయ్య నర్సయ్య, రాజయ్య, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

15 వరకు ‘గృహజ్యోతి’ దరఖాస్తులు



దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

గంభీరావుపేట(సిరిసిల్ల): గృహజ్యోతి నమోదు కోసం ఈనెల 15 వరకు అవకాశం ఉందని సిరిసిల్ల సెస్ ఏడీ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని సెస్ సభ్యుల సేవాసదన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గృహజ్యోతి పథకం కోసం సెస్ పరిధిలో ప్రత్యేక యాప్ రూపొందించినట్లు తెలిపారు. వినియోగదారుల నుంచి వివరాలు సేకరించి యాప్‌లో పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రత్యేక వాహనం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెస్ మండల డైరెక్టర్ గొరినేని నారాయణరావు, ఏఈ రుషిక, సెస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్తాబాద్: సబ్సిడీ విద్యుత్ కోసం అర్హులైన వినియోగదారులు దరఖాస్తులు చేసుకోవాలని సెస్ ఏఈ విష్ణుతేజ కోరారు. ముస్తాబాద్, పోతుగల్, గూడెం, బందనకల్ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లు, ఆధార్‌కార్డు, తదితర పత్రాలతో ఆయా గ్రామపంచాయతీల్లో ఈనెల 15లోగా దరఖాస్తులు అందించాలని కోరారు.

ఘనంగా మార్కండేయ శోభాయాత్ర



రుద్రంగి: జయంతి ఉత్సవాల్లో పద్మశాలీ సంఘం సభ్యులు



ముస్తాబాద్: శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కోనరావుపేట: మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిలు

ముస్తాబాద్: మండలకేంద్రంలో శ్రీ మార్కండేయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులతో పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గూడూరి భరత్, పట్టణాధ్యక్షులు తడుక బాలకిషన్, గూడూరి రాజమల్లయ్య, ప్రతినిధులు తాటిపాముల లక్ష్మీనారాయణ, చిలి వేరి ధర్మయ్య, నందు, మల్లేశం, శ్రీకాంత్, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, సెస్ మాజీ డైరెక్టర్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మార్కండేయ ఆలయంలో పద్మశాలీ సేవాసంఘం నాయకులు, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూజలు చేశారు. శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది. ఎంపీపీ పిల్లి రేణుక, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, పద్మశాలీ సంఘం నాయకులు ఎల్లయ్య, మహేశ్, ఆనంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రంగి: మండలకేంద్రంలోని మార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. పద్మశాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయంలో మార్కండేయ జయంతిని నిర్వహించారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి జంగం విద్యాసాగర్ పంతులు మంత్రోచ్ఛరణలతో పూజలు చేశారు.

కోనరావుపేట: నిమ్మపల్లిలో మార్కండేయ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పద్మశాలీ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

బోయినపల్లి: కొత్తపేట, తడడొండ, బోయినపల్లి గ్రామాల్లో పద్మశాలీ సమాజ సేవాసంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జ యంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయాగ్రామాల సంఘ కార్యాలయ భవనాలు, ఆలయాల్లో పూజలు చేశారు. సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయి



సిరిసిల్లటౌన్: రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయి మిగిలిందని బీఆర్‌ఎస్ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు బీసీ సబ్‌ప్లాన్ తీసుకొస్తామని, సంవత్సరానికి రూ. 20వేల కోట్లు కేటాయిస్తామని మాట తప్పారన్నారు. బీసీ సంక్షేమానికి విధించిన అరకొర నిధులతో స్కాలర్‌షిప్స్, ఇతర సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో విధులకు..

- ఏకలవ్య గురుకుల ఉపాధ్యాయుల నిరసన



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయినులు

ఎల్లారెడ్డిపేట: ఏళ్లుగా మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న తమకు పదోన్నతులు, బదిలీలు చేపట్టి కొత్తవారికి నియామకపత్రాలు అందించాలని ఏకలవ్య గురుకుల ఉపాధ్యాయులు కోరారు. గురుకుల జేఏసీ పిలుపు మేరకు సోమవా రం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకల్యవ గురుకులాల్లోని ఉపాధ్యాయులను తమ మాతృసంస్థకు పంపించాలని కోరారు. ఈ నిరసనలో రోజారాణి, మమత, మనీష, శ్రీలత, సరిత, సంధ్య, రజిత, శాలిని, మాధవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

వీర్నపల్లి: మండలంలోని అన్నిగ్రామాల్లో పారిశుధ్య పనులు కొనసాగుతున్నట్లు ఎంపీడీవో నరేశ్‌కుమార్ తెలిపారు. వాటర్‌ట్యాంక్‌లు, పాఠశాలల మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. పరిసరాల శుభ్రతకు సహకరించాలన్నారు.